జలమండలి ఎండీకి కార్పొరేటర్ వినతి

మల్లాపూర్, ఫిబ్రవరి 29 : మల్లాపూర్ డివిజన్ పరిధిలో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయాలని గురువారం జలమండలి ఎండీ. సుదర్శన్‌రెడ్డికి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి కలిసి వినతి పత్రం ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎండీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడుసాయిజన్ శేఖర్‌పాల్గొన్నారు.

మరో శివలింగం ప్రతిష్ఠ చట్ట విరుద్ధం

రామంతాపూర్,ఫిబ్రవరి 29: రామంతాపూర్ సత్యనారాయణ స్వామి ఆలయంలో మరొక లింగం ప్రతిష్ఠ చేయడం చట్ట విరుద్ధ మని సత్యనారాయణ స్వామి ఆలయ పరిరక్షణ సమితి ప్రతినిధులు ధీటి మల్లయ్య ,కాపర్తి మోహన కృష్ణ, నర్సింహారెడ్డి,ఆర్‌వి అప్పారావు గురువారం ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. చైర్మన్ తమ సొంత నిర్ణయాలతో చట్ట విరుద్ధమన్నారు.కమిషనర్ దృష్టికి తెచ్చామని మరొక లింగం ప్రతిష్ఠ చేయవద్దని ఆదేశాలున్నా ఖాతర్ చేయక పోవడం దారుణమన్నారు. వెంటనే చైర్మన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

దశలవారీగా సమస్యలు పరిష్కారం

వినాయకనగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

- పలు కాలనీల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పర్యటన
- సమస్యలు ఏకరవు పెట్టిన స్థానికులు
- పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి29: వినాయకనగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక నాయకులు అధికారులతో కలిసి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో పర్యటించారు. శివనగర్, కాకతీయనగర్, దీన్‌దయాల్‌నగర్‌లో ఎమ్మెల్యే పాదయాత్ర చేస్తూ ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి స్థానికంగా నెలకొన్న సమస్యలను వెంటనే వివిధ శాఖ అధికారులతో చెప్పి సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరుశురాంరెడ్డి, తులసి సూరి, చంద్రమౌలి, ఫరీద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం..

మల్కాజిగిరి: ప్రజలకు మౌలిక వసతులలు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బోయిన్‌పల్లి క్యాంప్ కార్యాయంలో మచ్చ బొల్లారం డివిజన్ ఏఆర్‌కే హోమ్స్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, మెయిన్ రోడ్డుపైన వాకింగ్ ట్రాక్, నాలా పనులు చేయాలని రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసియేషన్ నాయకులు పీకే నాయేర్, శ్రీనివాస్, గోపాలకృష్ణ, శ్రీనివాస్‌రావు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాల్లారెడ్డి, మేయర్ వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శివకుమార్‌గౌడ్

పీర్జాదిగూడ, ఫిబ్రవరి29: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి శ్రీ రామ్‌నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ కుర్ర శాలనీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలోమూల మూర్తుల విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచే స్వామి వారికి ఆరాధన, అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. ఈ పూజలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్ వెంకట్‌రెడ్డి డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ హాజరై పూజలో పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులకు భూమిపూజ

ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ 13వ వార్డులోని అన్నానగర్‌లో రేణుక ఎల్లమ్మ,నల్ల పోచమ్మ ఆలయాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మల్లారెడ్డి గురువారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ కొండల్‌రెడ్డి,ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

శామీర్‌పేట: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ హరికమురళిగౌడ్ సూచించారు. మూడుచింతలపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో వత్సలాదేవి, తహసీల్దార్ వెంకట నర్సింహారెడ్డి, భగీరథ డీఈ అర్చన, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, ఎంపీటీసీ అభిలేష్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

TELE CALLERS WANTED
WITH GOOD COMMUNICATION SKILLS
IN ENGLISH, HINDI, TELUGU
SALARY - Rs.16,000/- to Rs.18,000/- PM & ABOVE
WALK IN - on 1st MAR to 5th MAR - 2024
NALLA MALLA REDDY PUBLICATIONS P. LTD
DIVYANAGAR, Near Narapally at 16th KM from Hyderabad on Warangal Highway, Ghatkesar Mandal, Medchal Dist. 500088
Phones : 9133377095, 9133377096

డ్రగ్స్ నివారణకు యువత ముందుకు రావాలి

ర్యాలీ నిర్వహిస్తున్న అనురాగ్ యూనివర్సిటీ విద్యార్థులు

ఘట్‌కేసర్,ఫిబ్రవరి29: డ్రగ్స్ నివారణకు యువత ముందుకురావాలని ఘట్‌కేసర్ అడిషన్ సీఐ జె. శ్రీనివాస్ సూచించారు. అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ఎల్ యూనిట్‌ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు ఇక్కడి శివారెడ్డి గూడ నుంచి ఘట్‌కేసర్ అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. 150 మంది విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు పి.నవీన్,మధుకర్ పటేల్,చిన్న శ్రీనివాస్‌రావు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు

విద్యామారుతి కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి తదితరులు

చర్లపల్లి, ఫిబ్రవరి 29: చర్లపల్లి డివిజన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని విద్యమారుతి కాలనీలో సుమారు 14లక్షలు, వీఆర్ కాలనీలో సుమారు 12లక్షల నిధులతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆమె గురువాం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హరితహారానికి మొక్కలు సిద్ధం చేయండి..

కీసర, ఫ్రిబవరి 29: వచ్చే హరితహారానికి మొక్కలను సిద్ధం చేయాలని డీఆర్‌డీఓ సాంబశివరావు సూచించారు. కీసర మండల పరిషత్ కార్యాలయంలో గురువారం హరితహారంపై వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో హరితహారానికి సంబంధించి మొక్కలను నాటడానికి అనువైన స్థలాలను గుర్తించాలని కార్యదర్శులకు సూచించారు. గతంలో నాటిన మొక్కల సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో గ్యామా, ఎంపీవో వినూత్న, పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఓ సాంబశివరావు

డిజిటల్ లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలి

జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 29: ఆధునిక కాలంలో విద్యార్థులు డిజిటల్ బ్యాంక్ లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు సూచించారు. గురువారం అల్వాల్ సర్కిల్ కౌకుర్‌లోని జెడ్‌పీహెచ్ఎస్ స్కూల్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాంక్ డిజిటల్ లావాదేవీలపైన అవగాహన కల్పించి క్విజ్ పోటీలను నిర్వహించి గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళీ, జిల్లా ఏఎంఓ రాజుపాల్గొన్నారు.

ఘనంగా వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్ వార్షికోత్సవం

రామంతాపూర్,ఫిబ్రవరి 29 : వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్ వార్షికోత్సవం రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గురువారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైనారు. అనంతరం పలు పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీశ్, ముస్తాక్,కరస్పాండెంట్ కబీర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ చేతన

JAGRUTI CO-OPERATIVE URBAN BANK LTD.,
37-77/1, Defence Colony, Near Neredmet X Roads, Secunderabad-500 094.
Website: www.jagrutibank.com Tel.No : 040-27112521

NOTICE FOR ANNUAL GENERAL BODY MEETING

Notice is hereby given that the General Body Meeting of the Share holders of JAGRUTI COOPERATIVE URBAN BANK LTD will be held on **17th March 2024**, Sunday at 11.00 a.m. at **37-77/1, Defence Colony, Near Neredmet X Roads , Secunderabad-500 094.**

AGENDA

1. Address by the Chairman
2. To confirm the Minutes of Annual General Meeting held on 13.08.2023
3. Performance of of the Bank from 01.04.2023 to 28.02.2024
4. Approval for Capital Expenditure
5. Any other points with the permission of the Chair
6. Vote of thanks

By Order of the Board of Directors
Place: Secuderabad Sd/-
Date: 01.03.2024 **Chief Executive Officer**

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ పూజలు

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి స్వామి వారి జ్ఞాపికను అందజేస్తున్న చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్

ఉప్పల్/కీసర, ఫిబ్రవరి29: కీసర మండలం చీర్యాల్‌లోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న గంగా భ్రమరాంభిక సమేత మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సతీమణి విచ్చేశారు. ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్, వేదపండితులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం చండీహోమంలో వారు పాల్గొన్నారు. ముఖ్యఅతిథులకు సన్మానం చేసి స్వామివారి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందిరల క్ష్మీనారాయణ, ఆలయ ధర్మకర్త శ్రీహరిగౌడ్, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

శ్రీరంగవరంలో ముదిరాజ్ భవన నిర్మాణ పనులను ప్రారంభించిన జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి

మేడ్చల్ రూరల్, ఫిబ్రవరి 29: గ్రామాభివృద్ధికి సహకారం అందించి, ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దుతున్నామని మేడ్చల్ జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో జడ్పీటీసీతో పాటు గ్రామ మాజీ సర్పంచ్ విజయనందరెడ్డిలు సొంత డబ్బులతో నిర్మిస్తున్న ముదిరాజ్ భవన నిర్మాణ పనులకు గురువారం పూజ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయనందరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నర్సింహ, మాజీ వార్డు సభ్యులు రాములు, యాదయ్య గౌడ్, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు నారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీమత్ భగవత కథా సప్తాహానికి అంకురార్పణ

మల్కాజిగిరి, ఫిబ్రవరి 29: టెంపుల్ అల్వాల్‌లోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం శ్రీమత్ గీతా జ్ఞాన యజ్ఞం, శ్రీమత్ భగవత కథా సప్తాహంకు అంకురార్పణ చేశారు. మార్చి 7వరకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, రఘురాం శర్మ, రమేష్, ప్రవీణ్, బ్రహ్మచారి, పద్మాచారి, శ్రీనివాస్, లింగారెడ్డి, రాంబాబు, మల్లేష్ గౌడ్, వీఎన్ రాజు పాల్గొన్నారు.

వన్ టైమ్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

శామీర్‌పేట, ఫిబ్రవరి 29: తూంకుంట మున్సిపాలిటీ ప్రజలు వన్ టైమ్ స్కీమ్(ఓటీఎస్)ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వెంకట్ గోపాల్ గురువారం ప్రకటనలో కోరారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు 2022-23, 2023-24 సంవత్సరంలో ఆస్తి పన్ను బకాయిలు చెల్లించని వారి 31 మార్చి 2024 వరకు తమ బకాయిలు చెల్లించి వడ్డీలో 90శాతం మాఫిని పొందవచ్చునన్నారు. బకాయిల చెల్లింపు విషయంలో ఈ స్కీమ్ మార్చి 31 వరకు మాత్రమే వర్తిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు, బకాయిలు చెల్లించని వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సజావుగా ఇంటర్ పరీక్షలు

మేడ్చల్ కలెక్టరేట్: మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో ఇంటర్ ద్వితియ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో మొత్తం 61581 మంది విద్యార్థులు ఉండగా 60565 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.

సమస్యల పరిష్కారంతోనే అభివృద్ధి సాధ్యం

మేడ్చల్, ఫిబ్రవరి 29 : ప్రజా సమస్యల పరిష్కారంతోనే అభివృద్ధి సాధ్యమని మేడ్చల్ మున్సిపాలిటీ కమిషనర్ నాగిరెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని 21వ వార్డులో గురువారం పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణవేణి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు ప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

మేడ్చల్ 21వ వార్డులో పర్యటిస్తున్న కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్ కృష్ణవేణి రవీందర్‌రెడ్డి.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఘట్‌కేసర్,ఫిబ్రవరి29: ఏదులాబాద్ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. స్థానికులుసమాచారం మేరకు చెరువులో ఉన్న వ్యక్తి మృతదేహాన్ని పంచాయతీ సిబ్బంది సహాయంతో పోలీసులు బయటకుతీశారు.35-40సంవత్సరాల వయస్సు గల వ్యక్తిగా గుర్తించారు. చామన్ చాయ రంగుకలిగి ఉండి ముస్లిం వ్యక్తిగా పేర్కొన్నారు.మృతుడు గోధుమ రంగు షర్టు,నల్లరంగు జీన్స్‌ప్యాంటు ధరించి ఉన్నాడు. గుర్తు తెలియని శవంగా పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని గాంధీ దవఖానకు తరలించారు.

ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తాం..

జవహర్‌నగర్, ఫిబ్రవరి 29: ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్(జంగయ్య)యాదవ్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని శ్రీశ్రీ వరాల మల్లన్న ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజీనగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ సమక్షంలో గురువారం మేడ్చల్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, బాలాజీనగర్ నగర్ యాదవ సంఘం అధ్యక్షుడు అశోక్, జనరల్ సెక్రటరీ కృష్ణ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి చర్యలు

చర్లపల్లి, ఫిబ్రవరి 29: చర్లపల్లి డివిజన్ పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో కార్పొరేటర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి వివిధ పార్టీల నాయకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని, అభివృద్ధిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, సీతరామిరెడ్డి, వెంకట్ రెడ్డి, నాగిళ్ల బాల్‌రెడ్డి, యాదగిరి, కే.వీఎల్ఎన్‌రావు, సత్తిరెడ్డి,వీరేశం, రాజుగౌడ్, వంశీ, సర్ఫ్‌రాజు, ప్రభుగౌడ్, భాను, ముత్యాలు, పుప్పలత, నవనీతలతో పాటు 150మంది పాల్గొన్నారు.

రూ.75.21కోట్ల బడ్జెట్‌కు పాలకవర్గం ఆమోదం

బోడుప్పల్ వార్షిక బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ బుచ్చిరెడ్డి, పక్కన కమిషనర్ రామలింగం

బోడుప్పల్, ఫిబ్రవరి29: బోడుప్పల్ నగరపాలక సంస్థ 2024-2025 వార్షిక బడ్జెట్ సమావేశం గురువారం మేయర్ సామల బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగింది. మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ బడ్జెట్ సమవేశంలో కమిషనర్ రామలింగం, కౌన్సిల్ సభ్యులు పాల్గొని పలు అంశాలు చర్చించారు. 2024-2025వార్షిక ఆదాయం ప్రారంభ నిల్వతో కలుపుకుని రూ.75కోట్ల 21లక్షలుగా సభలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇంటి పన్నుల ద్వారా రూ.16కోట్లు, అనుమతులు ద్వారా రూ.41కోట్ల 70లక్షల నిధులు, ఇతర గ్రాంట్ల ద్వారా మొత్తం రూ.75కోట్ల 21లక్షల నిధులు సమకూరనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు, జీతభత్యాలు,ఇతరములకు రూ.72కోట్ల 38లక్షల నిధులు వ్యయం కానున్నట్లు వెల్లడించారు. సమావేశంలో కౌన్సిల్ సభ్యులు లేవనెత్తిన పలు అంశాలపై సుధీర్ఘ చర్చ అనంతరం వార్షిక బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మేనేజర్ నాగేంద్రబాబు, డీఈఈలు బాలమురళి, శారద, టౌన్ ప్రణాళిక విభాగం అధికారి కావ్య, వాటర్ వర్క్ అధికారులు, విద్యుత్ అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోండి

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని గృహ ఆస్తిపన్ను చెల్లింపుదారులు వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రామలింగం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత వార్షిక సంవత్సరం ఆస్తిపన్నును పూర్తిగా చెల్లించిన వారికే వడ్డీ రాయితీ వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు.

దర్జాగా ఫుట్‌పాత్ ఆక్రమణ

సైనిక్‌పురి షాపింగ్ కాంప్లెక్స్ ఎదుట ఫుట్‌పాత్‌ను ఆక్రమించి హోటల్ ఏర్పాటు చేసిన దృశ్యం (వెనుక వైపు కనిపిస్తున్న బిల్డింగ్‌లోనే వార్డు కార్యాలయం)

- సైనిక్‌పురి వార్డు కార్యాలయం ఎదుటే ఈ తతంగం
- షీ టాయిలెట్ మూసేసి హోటల్ నిర్వహణ
- అయినా పట్టించుకోని అధికారులు
- ప్రజాప్రతినిధి బంధువునంటూ దబాయింపు

కాప్రా, ఫిబ్రవరి 29: కాప్రా డివిజన్ వార్డు కార్యాలయం ఎదుటే ఫుట్‌పాత్ ఆక్రమణ యథేచ్ఛగా జరుగుతున్నది.కాప్రాడివిజన్ వార్డు కార్యాలయాన్ని సైనిక్‌పురిలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేశారు. వివిధ విభాగాలకు చెందిన సిబ్బందితో పాటు వార్డు అధికారి పర్యవేక్షణలో ఇక్కడ కార్యాలయం ఉంటుంది. అయితే ఇక్కడికి వచ్చే ప్రజల సౌకర్యార్థం సైనిక్‌పురి షాపింగ్ కాంప్లెక్స్ గేట్ పక్కన ఫుట్‌పాత్‌పై రెండేండ్ల క్రితం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో షీ టాయిలెట్స్ ఏర్పాటు చేశారు.టాయిలెట్ల మెయింటెనెన్స్‌కోసం చిన్నపాటి దుకాణాన్ని ఏర్పాటు చేసుకొనే వసతి దాని నిర్వాహకులకు కల్పించారు.అయితే కొన్ని నెలల నుంచి షీటాయిలెట్స్‌ను మూసేసిన నిర్వాహకుడు అక్కడే ఓ హోటల్‌ను ఏర్పాటు చేశాడు. దీంతో వార్డు కార్యాలయానికి వచ్చేవారికి ఇబ్బంది కలుగుతుంది. ఇదేంటని ఎవరైనా ప్రశ్నిస్తే తాను జీహెచ్ ఎంసీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి బంధువునంటూ దబాయిస్తున్నాడని అధికారులే చెప్పడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై వార్డు అధికారు విజయరాజును వివరణ కోరగా కొంతకాలంగా షీటాయిలెట్‌ను మూసివేసి హోటల్‌ను నడిపిస్తున్న మాట వాస్తవమేనని అన్నారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు.

చర్యలు తీసుకొంటాం..

కాప్రా సర్కిల్ ఏఎంఓహెచ్ డాక్టర్ వెంకటరమణ గురువారం సైనిక్‌పురి షాపింగ్ కాంప్లెక్స్ ఎదుట ఫుట్‌పాత్‌పై ఉన్న షీ టాయిలెట్‌ను పరిశీలించారు. అది చాలా రోజులుగా మూసేసి ఉన్నదని తెలుసుకున్న ఆయన ఆశ్చర్యపోయారు. వెంటనే దాని నిర్వహణ చూసే దీపక్‌నాయుడుకు ఫోన్ చేశాడు. దీంతో ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడని, తాను జీహెచ్ఎంసీ ప్రజాప్రతినిధి బంధువు అంటూ దబాయిస్తున్నాడని ఏఎంఓహెచ్ తెలిపారు. నిర్వాహకుడికి నోటీసు జారీ చేస్తున్నట్టు, అనుమతి లేకుండా హోటల్ ఏర్పాటు చేయడంపై తగిన చర్యలు తీసుకొంటామని ఆయన తెలిపారు.

వైకుంఠధామం పనులు పరిశీలన

ఉప్పల్, ఫిబ్రవరి 29: చిలుకానగర్ డివిజన్‌లోని కుమ్మరి సం ఘం వైకుంఠధామం పనులను గురువారం కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి పరిశీలించి, పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, నేతలు ప్రవీన్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి,జగన్, శ్రీనివాస్, నారాయణరెడ్డి, శ్యామ్, బాలు, మల్లేస్, పెంటయ్య,యాదయ్య,అశోక్, భాస్కర్ పాల్గొన్నారు.

దొంగలు అరెస్టు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 29: చోరీలు చేస్తూ తప్పించుకు తిరుగుతున్న పాత నేరస్తులను అరెస్టు చేసిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. ఇటీవల అయ్యప్పనగర్‌లో చోరీ జరిగినట్లు పోలీసులకు యజమాని ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు బుధవారం వాహనాలను తనిఖీలు చేస్తుండగా అటుగా వచ్చిన హైదరాబాద్ శాలిబండకు చెందిన పాత నేరస్తుడు మహమ్మద్ అవేజ్ అహ్మద్, 2005 లో చోరీలు చేసి జైలుకు వెళ్లివచ్చాడు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత చోరీలు చేయడమే వృత్తిగా పెట్టుకున్నాడు. 2016 మేడిపల్లి, 2016 కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీలు చేశారు. అదేవిధంగా అల్వాల్‌లో తనిఖీలు చేస్తుండగా బైక్‌పై అటుగా వచ్చిన అవేజ్ అహ్మద్, సరూర్‌నగర్‌కు చెందిన సలీమ్ బీన్‌ను ఆపి తనద